



# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 310 | జూలై 8 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# అనుమతి ఒక్కటి... నిర్వహణ మూడునా!?

## హనుమకొండలో "కృష్ణవేణి జూనియర్ కాలేజ్" పేరుతో విద్యా వ్యాపారమా..?




**మన దునియా,హనుమకొండ జిల్లా:జులై 07**

హనుమకొండ జిల్లాలో ప్రైవేట్ జూనియర్ కళాశాలల నిర్వహణపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. "కృష్ణవేణి జూనియర్ కాలేజ్" పేరుతో సాగుతున్న విద్యా కార్యకలాపాలపై తల్లిదండ్రులు, విద్యార్థుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఒకే అనుమతితో ఒకటి కంటే ఎక్కువ క్యాంపస్‌లు లేదా అకాడమీ పేరుతో అడ్మిషన్లు నిర్వహిస్తున్నారా? సంబంధిత విద్యాసంస్థకు ఉన్న అనుమతులు ఏవి? ప్రస్తుతం నిర్వహిస్తున్న అన్ని క్యాంపస్‌లకు చట్టబద్ధమైన గుర్తింపులు ఉన్నాయా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.నీట్, జేఈఈ వంటి పోటీ పరీక్ష కోచింగ్ పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆ ఫీజుల వసూళ్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా

(మిగతా 2వ పేజీలో..)




- అనుమతి ఒక్కటి... నిర్వహణ మూడునా!?
- యాజమాన్యం ఎవరు..? వెనుక ఉన్న అసలు కథ ఏమిటి..?
- అధిక ఫీజులు... సౌకర్యాలు లేకపోయినా భారీ వసూళ్లు..?
- ప్రత్యేక నిబంధనలు అమలు కావట్లేదా..?
- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా..?



**అధికారులు ఏం చేసున్నార్తు? విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన**

## జీతాలు ఆలస్యం చేస్తే ఏజెన్సీలపై కఠిన చర్యలు: సీఎం రేవంత్ రెడ్డి!

**మన దునియా,హైదరాబాద్:జులై 07**

తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగ సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఎంసీఆర్ హెచ్ఆర్డి లోని బోధి పెవిలియన్ లో ఉన్నంత అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడం తోపాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరే విధంగా డిజిటల్ గవర్నెన్స్ అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ప్రతి నెల ఒకటో తారీఖునే జీతాలు అందేలా చూడాలని, ఇందుకోసం వివిధ విభాగాల్లో

(మిగతా 2వ పేజీలో..)



## ఆగస్టు 6న కవిత భారీ బహిరంగ సభ!

మన దునియా,హైదరాబాద్:జులై 07

బీసీలకు 50%శాతం రిజర్వేషన్లు సాధించేందుకు ఆగస్టు 6న హైదరాబాద్ లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలంగాణ రక్షణ సేన,అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు.

సోమవారం సాయం త్రం బంజారాహిల్స్ లోని టిఆర్ఎస్ కార్యాలయంలో



(మిగతా 2వ పేజీలో..)

## కొమ్మిడి నర్సింహారెడ్డి మృతి పట్ల కేసీఆర్ విచారం

- రాజకీయాల్లో నీతి, నిజాయతీకి నర్సింహారెడ్డి నిదర్శనంగా నిలిచారన్న కేసీఆర్
- తన వందలాది ఎకరాలను పేదలకు పంచిపెట్టారని కితాబు
- తెలంగాణ సమాజానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని వ్యాఖ్య

తొలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి మరణం పట్ల

(మిగతా 2వ పేజీలో..)



## మెల్‌బోర్న్‌లో మోదీ మేనియా.. భారత ప్రధాని ఈవెంట్‌కు రికార్డు స్థాయి ఏర్పాట్లు

- ఈ వారం ఆస్ట్రేలియాలో పర్యటించనున్న ప్రధాని నరేంద్ర మోదీ
- మెల్‌బోర్న్‌లో జరగనున్న 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు
- ఈవెంట్‌కు 30,000 మంది వస్తారని అంచనా వేస్తున్న అధికారులు
- భారత్-ఆస్ట్రేలియా సంబంధాలు విలువలపై ఆధారపడ్డవని చెప్పిన హైకమిషనర్
- క్రికెట్‌ను దాటి ఇతర క్రీడల్లోనూ సహకారంపై దృష్టి సారించిన ఇరు దేశాలు

ప్రధాని నరేంద్ర మోదీ ఈ

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# ఆగస్టు 6న కవిత భారీ బహిరంగ సభ!

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన పార్టీ బీసీ నాయకులు సమావేశంలో ఆమె మాట్లాడారు. రిజర్వే షన్ల సాధనకు సామాజిక న్యాయ తెలంగాణ సాధన సభ పేరుతో భారీ సభ నిర్వహిస్తామని ఆమె తెలిపారు. బీసీలతోపాటు.. అన్ని వర్గాల వారిని ఒక్క తాటిపై తెస్తా మన్నారు. ఆగస్టు 6న దేశ గతినే మార్చేస్తుందని కవిత ఆశాభావం వ్యక్తం చేశారు.

# జీతాలు ఆలస్యం చేస్తే ఏజెన్సీలపై కఠిన చర్యలు: సీఎం రేవంత్ రెడ్డి!

(మొదటి పేజీ తరువాయి)

పనిచేస్తున్న సదరు ఉద్యోగుల వివరాలు, వారి జీతాలు, బ్యాంక్ ఖాతాల సమాచారా న్ని పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదే విధంగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల తీరుపై సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేసినప్ప టికీ, ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేసే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు తేల్చి చెప్పారు.

# అనుమతి ఒక్కటి... నిర్వహణ మూడునా!?

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయా? విద్యార్థులకు అధికారిక రసీదులు జారీ చేస్తున్నారా? ఫీజు నియంత్రణ నిబంధనలు పాటిస్తున్నారా? అనే అంశాలపై స్పష్టత అవసరమని తల్లిదండ్రులు కోరుతున్నారు.మరోవైపు, సంబంధిత క్యాంపస్‌లో కళాశాల పేరుతో అధికారిక బోర్డు లేకుండానే నిర్వహణ జరుగుతోందనే ప్రచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గుర్తింపు పొందిన విద్యాసంస్థలకు సంబంధించిన వివరాలు బహిరంగంగా ప్రదర్శించడం తప్పనిసరి కాదా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించారా? నిర్వహించి ఉంటే నివేదిక ఏమిటి? ఏవైనా లోపాలు గుర్తించారా? ఉల్లంఘనలు ఉంటే చర్యలు ఎందుకు తీసుకోలేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశం కావడంతో, హనుమకొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు. ఒకవేళ అన్ని అనుమతులు, నిబంధనలు సక్రమంగా ఉంటే వాటిని అధికారికంగా వెల్లడించి ప్రజల్లో నెలకొన్న సందేహాలకు తెరదించాలని అభిప్రాయపడుతున్నారు.

# కొమ్మిడి నర్సింహారెడ్డి మృతి పట్ల కేసీఆర్ విచారం

(మొదటి పేజీ తరువాయి)



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం ప్రకటించారు. రాజకీయాల్లో అత్యంత నిరాడంబరతకు, నీతి, నిజాయతీకి నిదర్శనంగా నిలిచిన ఒక గొప్ప ప్రజల మనిషిని మనం కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సేవలో నర్సింహారెడ్డి చేసిన అపారమైన కృషిని ఈ సందర్భంగా కేసీఆర్ ప్రత్యేకంగా స్మరించుకున్నారు. భూదానోద్యమ సమయంలో తన సొంత వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టి నర్సింహారెడ్డి ఆదర్శంగా నిలిచారని కేసీఆర్ కొనియాడారు. 1969లో సాగిన తొలిదశ తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో చురుగ్గా పాల్గొనడమే కాకుండా... మూసీ నది పరిరక్షణ కోసం, తెలంగాణ ప్రాంతానికి గోదావరి నదీ జలాల సాధన కోసం ఆయన చివరి శ్వాస వరకు నిరంతరం కృషి చేశారని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ సమాజానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. నర్సింహారెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోవడం తీరని లోటు అని అన్నారు. ఆయన మరణంతో శోకసముద్రంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.

# ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ పై చర్యలు తీసుకోవాలంటే..

- స్టేట్ అధికారులు రంగం లోకి దిగాల్సిందేనా...?
- ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కాలేజ్ కి అనుమతులు ఎక్కడా...?
- డిఐఈఓ కి ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ పేరుతో జూనియర్ కళాశాల కనిపించటం లేదా...?
- డిఐఈఓ కండ్లు మూసుకున్నాడా..?
- ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కళాశాల యాజమాన్యం చెప్పేది నిజమేనా..?
- డిఐఈఓ ను కలిసాము అని ప్రచారం చేసుకుంటున్నా ఫిజిక్స్ వాలా విద్యపిట్ యాజమాన్యం
- డిఐఈఓ ఫిజిక్స్ వాలా విద్యపిట్ పై చర్యలు లేవంటే నిజమేనా? ఫిజిక్స్ వాలా విద్యపిట్ చేసే ప్రచారం...!
- పిల్లలను జాయిన్ చేస్తే ఫీజులో భారీ రాయితీ
- స్టూడెంట్స్ తల్లిదండ్రులకు ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ ఫోన్లు
- ప్రైవేట్, ప్రభుత్వ స్కూళ్ల నుంచి నంబర్ల సేకరణ!
- డిస్కౌంట్ల పేరుతో గాలం వేసే ప్రయత్నం
- చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం
- అధికారులంతా ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ చేతిలోనే అని ప్రచారం
- ఫిజిక్స్ వాలాకు అమ్ముడు పోయారంటున్నా పలువురు..!

**అమ్ముడు పోకుంటే చర్యలేవి...?**

మన దునియా/హనుమకొండ ప్రతినిధి:



'హలో సర్ .. మీ అబ్బాయి పదో తరగతి చదువుతున్నాడు కదా.. మా కాలేజీలో ఇంటర్మీడియట్లో ఇప్పుడే అడ్మిషన్ తీసుకుంటే భారీ రాయితీ కల్పిస్తాం. మరొకరిని చేర్పిస్తే ఇంకా డిస్కౌంట్ ఇస్తాం' అని ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా టెన్త్ స్టూడెంట్స్ తల్లిదండ్రులకు ఫిజిక్స్ వాలా, విద్యపిట్ జూనియర్ కాలేజీ ఫోన్లు చేస్తున్నాయి. 'సీట్లు అయిపో తాయి.. ముందే బుక్ చేసుకోండి' అంటూ పేరెంట్స్ ను ఉక్కిరిబి క్కిరి చేస్తున్నాయి. ఇంటర్ బోర్డు నిబంధనలను తుంగలో తొక్కి.. ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కళాశాల పేరుతో ఎలాంటి అనుమతి లేకున్నా యథేచ్ఛగా ప్రవేశాలు చేపడుతున్నాయి. అంతా తెలిసినా.. అధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**పాఠశాలల నుంచి ఫోన్ నంబర్లు సేకరించి..**

పదో తరగతి చదువుతున్న విద్యార్థుల వివరాలు, వారి తల్లిదం డ్రుల ఫోన్ నంబర్లను ప్రైవేటు పాఠశాలల నుంచి ఈ డేటాను కొనుగోలు చేసి, ఉదయం నుంచి రాత్రి వరకు ఫోన్ కాల్స్ వేధిస్తున్నాయి. 'మీ అబ్బాయి లేదా అమ్మాయికి మంచి ర్యాంకు రావాలంటే మా దగ్గరే చేర్పించండి. దేశం లోనే ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కళాశాల అధ్యాపకులు నెంబర్ వన్ అంటూ. ముందే అడ్మిషన్ తీసుకుంటే పీజులో భారీ రాయితీ ఇస్తాం' అంటూ అశ చూపుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాల పరిధిలో ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కళాశాల పీఆర్వోలను సైతం నియమించుకున్నాయి. జేఈఈ, నీట్, ఎప్ సెట్ లో స్పెషల్ కోచింగ్ అంటూ పేరెంట్స్ కు పీఆర్వోలు ఎర వేస్తున్నారు. ప్రస్తుతం స్పెషల్ కేటగిరీ లో సీట్లు కావాలంటే గరిష్టంగా రూ.3 లక్షల వరకు వసూలు చేస్తున్నారు.

**వరుస ఫిర్యాదులు..**

కాలేజీల నుంచి వస్తున్న వరుస మెసేజ్లు, ఫోన్ కాల్స్ తో తల్లిదండ్రులు అయోమయానికి గురవుతున్నారు. ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కళాశాల ఇలా పదేపదే ఫోన్లు చేయడం మానసికంగా ఒత్తిడికి గురి చేస్తున్నదని వాపోయారు. అంతేకాకుండా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల టీచర్లు, ఉద్యోగులు.. ఆయా స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థుల వివరాలను ప్రవేట్ పాఠశాలలు ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కళాశాలకి అమ్ముకున్నాయని ప్రచారం జరుగుతోంది. దీంతో కాలేజ్ గుర్తింపు, నాణ్యతా ప్రమాణాలు ఏమీ పట్టించుకోకుండా కొంతమంది గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులు ఓకే చెబుతున్నట్లు తెలుస్తున్నది. ఆ తర్వాత స్థాయికి మించి ఫీజులు కడుతూ ఇబ్బంది. పడే పరిస్థితి వస్తున్నది. ఇప్పటికైనా ఇంటర్ బోర్డు స్పందించి, నిబంధనలు ఉల్లంఘించే ఫిజిక్స్ వాలా విద్యపిట్ జూనియర్ కళాశాలకు హనుమకొండ జిల్లాలో ఎలాంటి గుర్తింపు లేకున్నా ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కళాశాల పేరుతో జూనియర్ కళాశాల నడుపుతున్నా అదికారులు ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కళాశాల పేరుతో విద్య వ్యాపారం చేస్తున్న విషయం తెలిసిందే అయిన డి ఐ ఈ ఓ ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కళాశాలకు తొత్తుగా మారాడు అనేది కాదనలేని సత్యం అని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నారు...

# మెల్‌బోర్న్‌లో మోదీ మేనియా.. భారత ప్రధాని ఈవెంట్‌కు రికార్డు స్థాయి ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

వారాంతంలో ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జూలై 9న జరిగే 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' ప్రవాస భారతీయ కార్యక్రమానికి రికార్డు స్థాయిలో జనం హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ పర్యటనపై ఆస్ట్రేలియాలోని భారత సమాజంలో విపరీతమైన ఉత్సాహం నెలకొంది.ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియాలోని భారత హైకమిషనర్ నగేష్ సింగ్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ పర్యటనకు సంబంధించిన కీలక విషయాలు వెల్లడించారు. "ప్రధాని మోదీకి ఇక్కడ విపరీతమైన ఆదరణ ఉంది. మార్వెల్ ఎరీనాలో జరిగే ఈవెంట్‌కు 25,000 నుంచి 30,000 మంది హాజరవుతారని భావిస్తున్నాం. కానీ డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది. ఆస్ట్రేలియాలోని అన్ని రాష్ట్రాల నుంచి ప్రజలు తరలివస్తున్నారు. పరిమిత స్థలం కారణంగా చాలా మందికి అవకాశం కల్పించలేకపోయాం" అని ఆయన వివరించారు.కొన్నేళ్ల క్రితం సిడ్నీలో జరిగిన ఇలాంటి కార్యక్రమంలో నాటి ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్, మోదీని 'ది బాస్' అని సంబోధించిన విషయాన్ని నగేష్ సింగ్ గుర్తుచేశారు. ఈసారి మెల్‌బోర్న్ ఈవెంట్ అంతకుమించి విజయవంతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోదీతో పాటు ఆస్ట్రేలియా ప్రధాని కూడా ప్రసంగిస్తారని తెలిపారు.భారత్–ఆస్ట్రేలియా సంబంధాలు ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ వంటి విలువలపై ఆధారపడ్డవని, స్వేచ్ఛాయుత ఇండో–పసిఫిక్‌ను ఇరు దేశాలు కోరుకుంటున్నాయని సింగ్ అన్నారు. పర్యటనలో భాగంగా ఇరు దేశాల ప్రధానులు వార్షిక సదస్సులో పాల్గొంటారు. అదేవిధంగా, క్రికెట్‌ను దాటి ఇతర క్రీడల్లోనూ సహకారాన్ని విస్తరించాలని రెండు దేశాలు భావిస్తున్నట్లు తెలిపారు. క్రీడా విజ్ఞానం, సాంకేతికత, నిర్వహణ వంటి అంశాల్లో పరస్పరం సహకరించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. భారత్–ఆస్ట్రేలియా ద్వైపాక్షిక సంబంధాలు చాలా బలంగా ఉన్నాయని, దానిని 'క్వాడ్' కూటమితో పోల్చడం సరికాదని నగేష్ సింగ్ స్పష్టం చేశారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత వంటి రంగాల్లో ద్వైపాక్షిక సహకారం గణనీయంగా పెరుగుతోందని, క్వాడ్ అనేది నాలుగు దేశాలతో కూడిన ప్రత్యేక ఏర్పాటు అని ఆయన వివరించారు.



మన దునియా
RNI Number
మన అక్షరం – మన ప్రపంచం
జూలై । బుధవారం । 8 । 2026



# టీఆర్ఎస్ పార్టీ పేరుపై కవితకు ఢిల్లీ హైకోర్టులో ఊరట..




**మన దునియా,న్యూఢిల్లీ:జులై 07**

న్యూఢిల్లీ: టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) పార్టీ పేరు కేటాయింపు వివాదంలో కల్వకుంట్ల కవితకు ఢిల్లీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. టీఆర్ఎస్ పేరును కేటాయించడం సాధ్యం కాదంటూ కేంద్ర ఎన్నికల సంఘం ఈ ఏడాది మే 12, జూన్ 23 తేదీల్లో నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై వారం రోజుల్లో సమాధానం ఇవ్వడానికి కవితకు అవకాశం కల్పిస్తూ ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఎన్నికల సంఘం నోటీసులకు ఇప్పటివరకు స్పందించని కవిత.. నేరుగా ఈరోజు(మంగళవారం) ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం వారం రోజుల్లో కవిత తన అభిప్రాయాలను తెలిపిన తర్వాత వ్యక్తిగతంగానూ ఆమె వాదనలు విని తుది నిర్ణయం తీసుకోవాలని ఈసీకి హైకోర్టు సూచించింది. విచారణ సందర్భంగా ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కీలక అంశాలను కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికే టీఆర్ఎస్ పేరుతో పోలిక ఉన్న రెండు రాజకీయ పార్టీలు నమోదై ఉన్నందున అదే పేరును కవితకు కేటాయించడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. అంతేకాకుండా టీఆర్ఎస్ పేరుపై వెయ్యికి పైగా అభ్యంతరాలు వచ్చాయని, గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ఎవరికీ వ్యక్తిగతంగా వాదనలు వినడానికి అవకాశం ఇవ్వలేదని కోర్టుకు వివరించారు. టీఆర్ఎస్ పేరును కేటాయించడం సాధ్యం కాదని ఇప్పటికే కవితకు స్పష్టం చేసినట్లు ఈసీ తరఫు న్యాయవాది తెలిపారు. మరోవైపు కవిత తరఫు న్యాయవాది మాత్రం టీఆర్ఎస్ పేరును ఆమెకు కేటాయించాలని కోర్టులో వాదనలు వినిపించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నోటీసుల నేపథ్యంలో కవితకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వకుండానే ప్రతికూల నిర్ణయం తీసుకోవడం సముచితం కాదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరు పక్షాల వాదనలు విన్న ఢిల్లీ హైకోర్టు వారం రోజుల్లో కవిత అభిప్రాయాలను తెలిపిన తర్వాత వ్యక్తిగతంగానూ ఆమె వాదనలు విని తుది నిర్ణయం తీసుకోవాలని ఈసీకి ఢిల్లీ హైకోర్టు సూచించింది..

# తెలంగాణలో చంపి మహారాష్ట్రలో పాతిపెట్టి

**భర్తను చంపిన కసాయి భార్య.. మియాపూర్ లో బైటపడ్డ షాకింగ్ ఘటన..**

**మన దునియా,హైదరాబాద్:జులై 07**



హైదరాబాద్ సమాజంలో మానవ సంబంధాలు, నైతిక విలువలు అసలు ఉన్నాయా ?.. అన్న అనుమానం కల్గుతుంది. ముఖ్యంగా భార్యభర్తలకు చెందిన ఘటనలు సమాజంలో అసలు వివాహ వ్యవస్థను ప్రశ్నార్థకంగా మార్చేశాయి. కొంత మంది భార్యభర్తలు దారుణాలకు పాల్పడిన మొత్తంగా పెళ్లి అంటేనే యువతీ, యువకులు జడుసుకుని పారిపోతున్నారు. కొన్ని చోట్ల భార్యలు తమ భర్తల్ని చంపుతుంటే, మరికొన్ని చోట్ల భార్తలు తమ భార్యల్ని సుపారీలు ఇచ్చి మరీ చంపిస్తున్నారు. హత్యలకు రకరకాల ప్లాన్ లు వేస్తున్నారు. ముఖ్యంగా వివాహేతర సంబంధాలు, ఆర్థిక పర అంశాలతో ఈ ఘటనలు ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా.. హైదరాబాద్ లోని మియాపూర్ లో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ లోని మియాపూర్ లో ఒక మహిళ తన భర్త కన్పించడం లేదని గతేడాది పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు మహిళ ప్రవర్తనపై అనుమానంతో ఆమె కాల్ రికార్డులను పరిశీలించారు. సదరు మహిళ గతేడాది నుంచి అనేక మార్లు ఒకే నంబర్ కు కాల్ చేసి గంటల కొద్ది మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత ఆమెను అదుపులోకి తీసుకుని తమదైన స్టైల్ లో విచారించగా తన భర్తను ప్రియుడితో కలిసి చంపినట్లు మహిళ అంగీకరించింది. ప్రియుడితో కలిసి ఉన్న తమ వివాహేతర సంబంధానికి భర్త అడ్డు వస్తున్నాడని చంపినట్లు ఆమె చెప్పింది.ఆ తర్వాత శవాన్ని మహారాష్ట్ర బోర్డర్ వరకు తరలించి పూడ్చిపెట్టినట్లుచెప్పింది. దీంతో పోలీసులు శవాన్ని బైటకు తీసి రీపోస్ట్ మార్టంకు చర్యలు చేపట్టారు. ఈ ఘటన ప్రస్తుతం హైదరాబాద్ లో సంచలనంగా మారింది

## ఖమ్మం జిల్లాలో నేడు డీజీపీ సీవీ ఆనంద్ పర్యటన.. రహదారి భద్రత కేంద్రం ప్రారంభం

**మన దునియా,ఖమ్మం:జూలై 07**



తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ మంగళవారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రత అవగాహన కేంద్రాన్ని ఆయన ప్రారంభించనున్నారు.అనంతరం జిల్లాలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేయనున్నారు. రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో డీజీపీ పాల్గొని మొక్కలు నాటనున్నారు. ఈ పర్యటనలో జిల్లా పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొనే అవకాశం ఉంది.

# ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**మన దునియా, జులై 07,మంచిర్యాల జిల్లా**

మందమర్రి పట్టణం లో మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా మంగళవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎక్కడో ప్రకాశం జిల్లా ఇదిమూడు గ్రామంలో కేవలం 12 మందితో మొదలైన ఉద్యమం గల్లి నుండి మొదలుకొని ఢిల్లీ వరకు చేరి ఈరోజు వరకి 32 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. అలాగే ఇదే రోజున పద్మశ్రీ అవార్డు గ్రహీత, మాదిగల ఆరాధ్య దైవం, తన జీవితాన్నే పోరాటాలకు అంకితం చేసిన మహనీయుడు, ఎస్సీలలో వర్గీకరణ జరిగితేనే మాదిగలకు న్యాయం జరుగుతుందని ఏ బి సి డి వర్గీకరణ జరిగేదాకా నిరంతరం పోరాటానికి కృషిచేసి వర్గీకరణ సాధించిన మాదిగల పెద్దన్న మాన్యశ్రీ మందకృష్ణ పుట్టినరోజు సందర్భంగా మందమర్రి మార్కెట్లోన జెండా ఆవిష్కరణ జరుపుకొని, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి జీడి సారంగా మాదిగ, మండల అధ్యక్షుడు ఆసంపెల్లి శివకుమార్ మాదిగ, పట్టణ అధ్యక్షుడు చిలుముల రాజ్ కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులు అసంపల్లి అనిల్ మాదిగ, విహెచ్పిఎస్ పట్టణ అధ్యక్షులు రామ్ శీను,వాసాల శంకర్, వాసల సంపత్, సంగి సంతోష్, మంతెన సుమన్, కంబాల రాయనర్సు, గొల్లపల్లి ఓదెలు, మిట్టపల్లి బాపన, సంగి రవి, సప్పిడి శ్రీనివాస్, నందిపాటి రవి, చిలుముల భాస్కర్, బచ్చల కిషోర్, మెరుగు శీను, చిలుముల కుమార్, నందిపేట రాజ్ కుమార్, కలవల లక్ష్మణ్, దాసరి ఎల్లారం, తోకల కొమ్ములు, తోకల దుర్గయ్య, వేల్పుల రాజారాం, వేల్పుల రవి, లింగంపల్లి శ్రీధర్, రత్నం మొగిలి, కాదాసి మొగిలి, డిజె సామి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై సర్కార్ ఉక్కు పాదం!

**మన దునియా,హైదరాబాద్:జులై 07**


తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో ప్రణాళికాబద్ధమైన నగర అభివృద్ధికి బాటలు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ భావిస్తుంది ఇందులో భాగంగా అక్రమ నిర్మాణాల కట్టడికి అత్యంత కఠినమైన నిబంధనలతో కూడిన 'క్యూర్ బిల్లు -- 2026' ముసాయిదాను సిద్ధం చేసింది. మహా నగరంలో ఇష్టానుసారంగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాల కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది,ఈ కొత్త బిల్లులో పలు కీలక సవరణలను ప్రతిపాదించింది. ఈ ముసాయిదా బిల్లులోని అత్యంత కీలకమైన ప్రతిపాద నలు రూపొందించిం ది అనుమతిలేని అక్రమ నిర్మాణాలపై ఏకంగా 300 శాతం ఆస్తి పన్ను విధించ డం. ప్రస్తుతం అమ లులో ఉన్న జీహెచ్ ఎంసీ చట్టం-1955 ప్రకారం అక్రమ నిర్మాణాలపై ఆస్తి పన్నులో 100 శాతం మాత్రమే జరిమానా విధిస్తున్నారు. అయితే, ఈ పెనాల్టీలు అక్రమ కట్టడాలను అడ్డుకోలేకపోతుండటంతో, కొత్త బిల్లు ద్వారా దానిని మూడు రెట్లకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. భారీ జరి మానాల భయం తోనైనా నిబంధనల ఉల్లంఘనలు తగ్గు తాయని భావిస్తోం ది.మరోవైపు, నగ రంలో చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన 'హైడ్రా'కు ఈ బిల్లు ద్వారా పూర్తి చట్టబద్ధతతో పాటు అదనపు అధికారా లను కల్పించనున్నారు. భూకబ్జాదారులపై నేరుగా క్రిమినల్ కేసులు నమోదు చేసే అధికారాన్ని కూడా హైడ్రాకు అప్పగించనున్నారు. అంతేకాకుండా, ప్రజారోగ్యానికి ము ప్పుగా పరిణమిస్తూ, దోమలు మరియు వివిధ వ్యాధుల వ్యాప్తికి కారణమ య్యే నిర్లక్ష్యపు ప్రాంగణాలను, నిర్మాణ స్థలాలను తక్షణమే మూసివేసే సీజ్ చేసే కఠినమైన అధికారం కూడా అధికారులకు ఇవ్వనున్నారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## తెలంగాణ ఉద్యమ నేత, మాజీ ఎమ్మెల్యే నరసింహారెడ్డి కన్నుమూత!

మన దునియా,హైదరాబాద్:జులై 07



భువనగిరి మాజీ ఎమ్మెల్యే, కోమ్మిడి నరసింహారెడ్డి, కన్నుమూశారు. హైదరాబాద్ లో ఆయన కుమార్తె, నివాసములో ఈరోజు ఉదయం తెల్లవారుజామున తుది శ్వాస విడి చారు.ఆయన విలు వలతో కూడిన రాజకీయాలకు నిలువెత్తు రూపమై న అయన కొంత కాలంగా అనారో గ్యంతో బాధపడు తున్నట్టు తెలిసింది, నరసింహారెడ్డి రెండుసార్లు ఎమ్మె ల్యేగా పనిచేసినా సొంత ఇల్లు కూడా లేదు, నర్సింహారెడ్డి, ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుడు ప్రజా చైతన్య వేదిక వ్యవస్థాపకుడు గోదావరి జలాల సాధన ఉద్యమ నేత మూసి పరిరక్షణ ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్యే నర్సింహారెడ్డి, 1943 సెప్టెంబర్ 10వ తేదీన బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి లో జన్మించారు. 1962 నుంచి 1970 వరకు బ్రాహ్మణపల్లి సర్పంచిగా పని చేశారు 1969 తెలం గాణ ఉద్యమంలో తెలంగాణ పోరాట సమితి భువనగిరి తాలూకా కార్యదర్శి గా బాధ్యతలు నిర్వర్తించారు. కేవలం 19 ఏళ్ల వయసులోనే 1962 లో బ్రాహ్మణపల్లి సర్పంచ్‌గా ఎన్నికై ప్రజా జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత భువనగిరి సమితి అధ్యక్షుడిగా పనిచేశారు. 1978లో కాంగ్రెస్ తరపున భువనగిరి ఎమ్మెల్యే గా గెలిచిన ఆయన... 1983లో ఎన్టీఆర్ ప్రభంజ నాన్ని తట్టుకొని రెండోసారి కూడా కాంగ్రెస్ నుంచే ఎమ్మెల్యేగా విజ యం సాధించారు.

## మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్!

మన దునియా,కరీంనగర్ జిల్లా:జులై 07



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ పరిధిలో వనమహో త్సవంలో భాగంగా కేశవపురం లోని సమ్మక్క, సారలమ్మ గద్దెల పరివాహక ప్రాంతంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్, మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. జమ్మికుంట పట్టణంలోనీ సమ్మ క్క గద్దెల పరివాహక ప్రాంతంలో ఈరోజు మొక్కలు నాటడం జరిగిందని,అన్నారు.అదేవిధంగా పచ్చదనం పెంపొం దించడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని అన్నారు. మహిళలు తమ ఇంటి వద్ద తప్పని సరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన పిలుపు నిచ్చారు. అమ్మ జన్మనిస్తే మొక్కలు పునర్జన్మణిస్తాయని ఆయన ఈ సందర్భంగా వాక్యానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు పాతకాల మౌనిక అనిల్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్,ఆర్,స్వరూప, అంగన్వాడీ టీచర్ శివ భారతి, ఆశ వర్కర్ స్వప్న రమేష్, సతీష్, సురేష్, అంజి, కమలాకర్, అజయ్, సాయికిరణ్, నందు, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న సీఎం రేవంత్ రైతు ఆశీర్వాద సభ!

మన దునియా,ఖమ్మం,జూలై 07

గత నెల 30న వర్షం కారణంగా వాయిదా పడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను ఈ నెల 9వ తేదీన నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు వేగవంతం చేశారు. ఖమ్మం జిల్లా జగన్నాథపురంలో జరగనున్న సభకు సంబంధించిన ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి.సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం పరిశీలించారు. పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి సభ విజయవంతంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చర్చించిన అనంతరం ఈ నెల 9న రైతు ఆశీర్వాద సభ నిర్వహణపై అధికారిక ప్రకటన వెలువడుతుందని తెలిపారు. సభకు పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్లు పేర్కొన్నారు.



# తగ్గేదేలే అంటున్న చికెన్ ధరలు!

మన దునియా,హైదరాబాద్:జులై 07



రాష్ట్రంలో చికెన్ ధరలు భగ్గుమంటు న్నాయి. ఆదివారం రోజున కిలో స్కిన్ లెస్ చికెన్ రూ" 350 నుంచి 360 వరకు, బోన్ లెస్ చికెన్ రూ" 640 వరకు అమ్ముతున్నారు. ఎండాకాలంలో రూ" 300 వరకు పలికిన చికెన్ ధరలు వర్షాలు పడ్డాక తగ్గుతాయని భావించగా నేడు ఆ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా మారింది. సాధారణంగా వాన కాలంలో తగ్గే చికెన్ ధరలు ఈసారి మాత్రం పెరుగుతూ నే ఉన్నాయి. కోడిగుడ్ల ధరలు కూడా అదే బాటలో పయనిస్తున్నాయి. ఇటీవల వరకు రూ. 80లోపు దొరికిన డజను గుడ్లు.. ఇప్పుడు రూ.90 నుంచి 100 వరకు చేరుకున్నా యి. ఒక్కో గుడ్డు ధర రూ. 8 నుంచి రూ. 8.50 మధ్య పలుకుతోంది. దీంతో ప్రతిరోజూ గుడ్లు వినియోగించే కుటుంబాలు ఖర్చు ను తగ్గించుకునే పరిస్థితి ఎదుర్కొం టున్నాయి.వేసవి కాలం తర్వాత కోళ్ల ఉత్పత్తి తగ్గడం, పౌల్ట్రీ ఫీడ్ ధరలు పెరగడం, మార్కెట్ లో సరఫరా తగ్గిపో వడం ధరల పెరుగు దలకు ప్రధాన కార ణాలుగా వ్యాపారు లు చెబుతున్నారు. మరోవైపు హోటళ్లు, రెస్టారెంట్లు, శుభకార్యాల సీజన్ కారణంగా డిమాండ్ పెరగడంతో కూడా ధరలు మరింత ఎగబాకుతున్నాయని అంటున్నారు. మార్కెట్‌లో కొంత మంది వ్యాపారుల ఆధిపత్యం కూడా ధరలపై ప్రభావం చూపుతోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో చికెన్, గుడ్ల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# డిజిటల్ గవర్నెన్స్‌తో పారదర్శక పరిపాలన అందిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

మన దునియా,హైదరాబాద్:జులై 07




కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో ఈరోజు(మంగళవారం) ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. డిజిటల్ గవర్నెన్స్ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసి, అవసరమైన చట్టాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పరిపాలన వ్యవస్థను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేస్తూ ముందుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని సీఎం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు అందించేందుకు వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. వివిధ విభాగాల్లోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను డిజిటలైజ్ చేయాలని నిర్దేశించారు. డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తిస్థాయి కసరత్తు చేసేందుకు ఒక కమిటీని నియమిస్తున్నట్లు తెలిపారు. 100 రోజుల్లో ఆ కమిటీకి నివేదిక సమర్పించి ఒక కొలిక్కి తీసుకురాలని ఆదేశించారు. ప్రభుత్వం చెల్లింపులు చేసినా సమయానికి ఉద్యోగులకు జీతాలు చెల్లించని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు..

# తప్పుడు కేసులా..? బెదిరింపులా..? ఖబర్దార్..!

**మద్యం మత్తుతో ఊరిని నాశనం చేస్తే చూస్తూ ఊరుకోం**

**ఎన్ని కుట్రలు చేసినా కమలాపూర్‌లో అక్రమ మద్యం విక్రయాలను అడ్డుకుంటాం**

**పాలకమండలిపై తప్పుడు కేసులు పెడితే ఉద్యమం ఉధృతం చేస్తాం**

మన దునియా -- కమలాపూర్

కమలాపూర్ గ్రామంలో అక్రమ బెల్ట్ షాపుల నిర్మూలనకు గ్రామపంచాయతీ తీసుకున్న నిర్ణయాన్ని అడ్డుకునేందుకు కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని గ్రామపంచాయతీ పాలకమండలి ఆరోపించింది. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను తప్పుడు ప్రచారం, తప్పుడు కేసులతో అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండలి సభ్యులు విమర్శించారు.గ్రామంలో విచ్చలవిడిగా సాగుతున్న అక్రమ మద్యం విక్రయాల వల్ల మహిళలు, యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గ్రామ మహిళలు, మహిళా వార్డు సభ్యుల విజ్ఞప్తి మేరకు బెల్ట్ షాపులను నిషేధిస్తూ గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ కొందరు నిర్వాహకులు ఆ తీర్మానాన్ని పట్టించుకోకుండా అక్రమ మద్యం విక్రయాలు కొనసాగించారని ఆరోపించారు.పోలీసులు, ఆబ్కారీ శాఖ అధికారులకు పలుమార్లు సమాచారం ఇచ్చినా స్పందన లేకపోవడంతో పాలకమండలి సభ్యులు, గ్రామ యువకులు కలిసి తనిఖీలు నిర్వహించగా అక్రమ మద్యం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రశ్నించినందుకే సర్పంచ్, వార్డు సభ్యులు, యువకులపై తప్పుడు కేసులు నమోదు చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండలి సభ్యులు ఆరోపించారు.అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించడం చట్టవిరుద్ధమని తెలిసినా కొందరు అసత్య ఆరోపణలు చేస్తూ రోత రాతలు రాస్తున్నారని మండలి సభ్యులు మండిపడ్డారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు."ఎన్ని కుట్రలు చేసినా... ఎన్ని బెదిరింపులు వచ్చినా కమలాపూర్‌లో అక్రమ మద్యం విక్రయాలను కొనసాగనివ్వం. పాలకమండలి సభ్యులపై తప్పుడు కేసులు నమోదు చేస్తే గ్రామ మహిళలు, యువతతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం. గ్రామ ప్రయోజనాలకు అడ్డుగా నిలిచే వారిని ప్రజలు క్షమించరు" అని పాలకమండలి సభ్యులు హెచ్చరించారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం
జూలై | బుధవారం | 8 | 2026



# తెలంగాణ ప్రజలకు మెరుగైన రోడ్లు!

మన దునియా,హైదరాబాద్:జులై 07

తెలంగాణ రాష్ట్రంలో రహదారుల పనులను అత్యద్భుతంగా అభి వృద్ధి చేయబోతున్నా మని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించారు. మరోసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆర్ ఒ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్, మెట్ మండలం పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన రోడ్ల అభివృద్ధి కోసం శంకు స్థాపన కార్యక్రమం మంగళవారం తొర్రూరులో నిర్వహించారు.ఈ ప్రాంత ప్రజలతో తనకు ప్రత్యేకమైన, వెలకట్టలేని అనుబంధం ఉందని.. గతంలో ప్రజలు తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టుకొని మరి తనను ఎంపీగా గెలిపించారని ఆయన కృతజ్ఞతతో గుర్తుచేసుకున్నారు. ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి సమస్యలపై తనకు పూర్తి అవగా హన ఉందని, అందుకే రోడ్ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ శ్రీకారం చుట్టా మని మంత్రి స్పష్టం చేశారు.రూ. 13,000 కోట్లతో చారిత్రక రోడ్ల ప్రాజెక్టు రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల రూపురేఖలను మార్చేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికతో ముందుకు వెళ్తోందని మంత్రి వివరించారు. మొత్తం రూ. 13,000 కోట్ల భారీ వ్యయంతో, 34 ప్యాకేజీల కింద, 6,092 కిలోమీటర్ల మేర విస్తరించిన 441 రోడ్లను హ్యామ్ విధా నంలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల నల్లగొండ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేతుల మీదుగా ఈ ప్రతిష్టా త్మక కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించుకున్నాని ఆయన గుర్తుచేశారు. ప్రమాదాలు లేని క్వాలిటీ రోడ్లుగా వీటిని తీర్చిదిద్దుతామ ని, రోడ్లు రద్దీగా



ఉండే హైదరాబాద్ రూరల్ సర్కిల్ 1,2 ప్యాకేజీ ల్లోనే దాదాపు 30 రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఈటెల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, కొత్త కుసుమ మంగమ్మ, లతో కలిసి శంకు స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# రోడ్డు సేఫ్టీ అవగాహన కేంద్రాన్ని ప్రారంభించిన డీజీపీ సివి.ఆనంద్

**వాహనదారులకు, ట్రాఫిక్ పోలీసులకు హెల్మెంట్ల పంపిణీ..**

**కమ్యూనిటీ పోలిసింగ్ సీసీ కెమెరాలను వర్చువల్ గా ప్రారంభం...**

మన దునియా,ఖమ్మం:జులై 07

ప్రజలలో, విద్యార్థులు, వాహనదారులలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన 'రోడ్డు సేఫ్టీ అవగాహన కేంద్రాన్ని' తెలంగాణ రాష్ట్ర డీజీపీ సివి. ఆనంద్ ప్రారంభించారు. వీటి ద్వారా ప్రాక్టికల్ డెమోలు, సైన్ బోర్డుల గుర్తింపు తదితర అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించి, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరిస్తూ. పలువురు వాహనదారులకు, ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లు పంపిణీ చేశారు.వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో పోలీసుల భాగస్వామ్యం ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా నేలకొండపల్లి మండల ప్రజలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్న 253 సిసి కెమెరాలను



పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి వర్చువల్ గా డీజీపీ ప్రారభించారు. గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటులో సహకరించిన ప్రజలను ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.

# పైసలకే పెచ్చ పెన్ను

**గెజిటెడ్ సంతకం కోసం లంచం డిమాండ్: వెయ్యి తీసుకుని.. మిగతా రూ.4 వేల కోసం హెచ్ఎం వేధింపులు!**

**కొత్తగూడ మండలంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి నిర్వాకం**

**బాధితుడిని ఫోన్ కాల్స్, మెసేజ్ లతో వేధిస్తున్న వైనం**

మన దునియా,మహబూబాబాద్,కొత్తగూడ:జులై 07


విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి ఆదర్శంగా నిలవాల్సిన ఒక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు "హెచ్ఎం" కాసుల కక్కుర్తికి కక్కృతి పడ్డాడు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన స్థానంలో ఉండి, కనీసం సర్టిఫికెట్ల ధ్రువీకరణ "గెజిటెడ్ సంతకం" కోసం వేలాది రూపాయలు లంచం డిమాండ్ చేసిన ఉదంతం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో వెలుగుచూసింది.బాధితుడి కథనం ప్రకారం.. కొత్తగూడ మండలానికి చెందిన ఒక నిరుద్యోగి యువకుడు తన విద్యా అర్హతల సర్టిఫికెట్లు నిజమైనవేనని నిర్ధారించడం కొరకు మండలంలోని ఒక ప్రభుత్వ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించాడు. అయితే, ఆ సర్టిఫికెట్లపై సంతకాలు చేయాలంటే సదరు హెచ్ఎం ఏకంగా రూ. 5,000 లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు.

**వెయ్యి రూపాయలు ఇస్తేనే సంతకాలు..**

సర్టిఫికెట్లపై గెజిటెడ్ సంతకాలు అత్యవసరం కావడం, వేరే గత్యంతరం లేకపోవడంతో బాధితుడు మొదటగా రూ. 1,000 లంచంగా సమర్పించాడు. ఆ డబ్బులు తీసుకున్న తర్వాతే సదరు హెచ్ఎం సర్టిఫికెట్లపై సంతకాలు చేసి ఇచ్చాడు.

**మిగతా డబ్బుల కోసం రోజువారీ వేధింపులు:**

కథ అంతటితో ముగిసిపోలేదు. మొదట తీసుకున్న వెయ్యి రూపాయలు కాకుండా, ఒప్పుకున్న ఒప్పందం ప్రకారం మిగతా రూ. 4,000 ఎప్పుడు ఇస్తావంటూ ఆ హెడ్మాస్టర్ బాధితుడికి పదే పదే ఫోన్ కాల్స్, మెసేజ్ లు చేస్తూ తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నాడు. రోజువారీగా వస్తున్న ఈ ఫోన్ కాల్స్, ఒత్తిడితో తాను తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఒక ప్రభుత్వ అధికారి, పైగా విద్యాశాఖలో బాధ్యతాయుతమైన పదవిలో ఉండి చిన్న సంతకం కోసం ఇంతలా వేధించడంపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి, అవినీతికి పాల్పడుతూ నిరుద్యోగులను బాధితులను వేధిస్తున్న సదరు హెడ్మాస్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు మరియు స్థానికులు కోరుతున్నారు.




# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ!

మన దునియా,హైదరాబాద్:జులై 07



తెలంగాణ రాష్ట్రం లోని అన్నదాతలకు పెట్టుబడి సహాయం అందించే రైతు భరోసా పథకం పంపిణీ ప్రక్రియ ముమ్మరంగా సాగుతుంది. ఇందులో భాగంగా 7, 8 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు మంగళవారం విడుదల చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ఇప్పటికే 6 విడతల్లో 7 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు సాయం అందించగా, ఇప్పుడు 7 నుంచి 8 ఎకరాల వరకు భూమి కలిగిన రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. రైతుభరోసా అమలు ప్రారంభమైన తర్వాత కేవలం ఏడు రోజుల్లో నే రూ.7,750.45 కోట్లను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. దీంతో పెద్ద ఎత్తున రైతులకు ఆర్థిక భరోసా కల్పిం చినట్లు అధికారులు పేర్కొంటున్నారు.ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 68.96 లక్షల మంది రైతులకు రైతుభరోసా సాయం అందింది. మొత్తం 129.17 లక్షల ఎకరాల సాగుభూమికి సంబంధించి రూ.7,750.45 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# హైదరాబాద్‌లో షాకింగ్ చోరీ.. కిందపడినట్లు నాటకం ఆడి రూ.1 లక్ష మొబైల్‌తో పరార్!

మన దునియా,హైదరాబాద్:జులై 07



హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో అత్యంత చాకచక్యంగా జరిగిన చోరీ ఘటన స్థానికులను కలవరపాటుకు గురిచేసింది. ఇద్దరు దుండగులు బైక్‌పై వచ్చి, ఉద్దేశపూర్వకంగా కిందపడినట్లు నటించి ఓ వ్యక్తి దృష్టి మరల్చి, క్షణాల్లోనే సుమారు రూ.1 లక్ష విలువైన మొబైల్ ఫోన్‌ను అపహరించి పరారయ్యారు.సమాచారం ప్రకారం, బాధితుడు తన పనిలో ఉండగా ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి ప్రమాదవశాత్తు కిందపడినట్లు నటించారు. మానవత్వంతో వారిని లేపేందుకు బాధితుడు ముందుకు వెళ్లగానే, మరో వ్యక్తి అతని వద్ద ఉన్న ఖరీదైన మొబైల్ ఫోన్‌ను చాకచక్యంగా ఎత్తుకెళ్లాడు. అనంతరం ఇద్దరూ నంబర్ ప్లేట్ లేని బైక్‌పై వేగంగా అక్కడి నుంచి పరారయ్యారు.ఈ మొత్తం ఘటన సమీపంలోని సీసీటీవీ కెమెరాలో స్పష్టంగా రికార్డైంది. ప్రస్తుతం పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దుండగులను గుర్తించే పనిలో ఉన్నట్లు సమాచారం.ఈ ఘటనతో నగరంలో కొత్త తరహా మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. అపరిచితులకు సహాయం చేసే సమయంలో చుట్టుపక్కల పరిస్థితులను గమనిస్తూ, ముఖ్యంగా మొబైల్ ఫోన్లు, నగదు, ఇతర విలువైన వస్తువులను సురక్షితంగా ఉంచుకోవాలని హెచ్చరిస్తున్నారు.

# పని ఒత్తిడితో సింగిల్ విండో సీఈవో గుండెపోటుతో మృతి?

మన దునియా,పెద్దపల్లి జిల్లా:జులై 07



పని ఒత్తిడి ఉన్నంత అధికారుల వేధింపు లకు కారణంగా అనేక చోట్ల ఉద్యోగులు గుండెపోటుతో విధుల్లోనే కుప్పకూలి మరణించడం వంటి విషాదకర సంఘట నలు ప్రతిరోజు ఏదో ఒకచోట చోటు చేసుకుంటున్నాయి. దీనిలో భాగంగానే మంథని సింగిల్ విండో సి ఈ ఓ మామిడాల అశోక్ కుమార్,(48) గుండెపోటుతో ఈరోజు మధ్యాహ్నం మృతి చెందారు. రోజువారీగా కార్యాలయంలో విధులు నిర్వహిస్తుం డగా హఠాత్తుగా గుండెపోటు రావడం తో కుప్పకూలి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో అది గమనించిన తోటి సిబ్బంది హుటా హుటిన ఆసుపత్రికి తరలించారు.అయన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ క్రమంలోనే విధి నిర్వహణలో నిరతరం సతమతమవుతూ, సకాలంలో విశ్రాంతి లేకపోవడంతో గుండె పోటుతో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోం దని సహోద్యోగులు కన్నీటి పర్యంతమ య్యారు.సీఈఓ మామిడాల అశోక్, అకాల మృతి పట్ల తోటి సహకార సంఘాల కార్యదర్శు లు, సిబ్బంది మరియు స్థానిక రైతాంగం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## చిన్నారుల భద్రతే లక్ష్యం.

**గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై అవగాహన**

**మన దునియా,మహబూబాబాద్:జులై 07**

మహబూబాబాద్:





:: చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ డా. పి. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు షీ టీం, భరోసా సెంటర్, ఏహెచ్‌టీయూ సంయుక్తంగా విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా పిల్లలకు గుడ్ టచ్--బ్యాడ్ టచ్ మధ్య ఉన్న తేడాను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. అలాగే సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం పంచుకోకూడదని, ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. చిన్నారులపై వేధింపులు, సైబర్ నేరాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో వెంటనే హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని అధికారులు తెలిపారు.

హెల్ప్‌లైన్ నంబర్లు
షీ టీం: 8712656935
పోలీస్ ఎమర్జెన్సీ: 100 / 112
సైబర్ క్రైమ్: 1930
చైల్డ్ హెల్ప్‌లైన్: 1098
మహిళల హెల్ప్‌లైన్: 181 / 1091

## దేవాదాయశాఖ వ్యవహారాల్లో జోక్యం..
## సీఎం రేవంత్‌కు మంత్రి కొండా సురేఖ లేఖ

- **దేవాదాయశాఖ మంత్రికి సమాచారం ఇవ్వకుండా సమీక్ష నిర్వహించారు: సీఎం రేవంత్‌కు మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు**

**మన దునియా,హైదరాబాద్:జులై 07**



Smt. Konda Surekha
Minister For Environment,
Forest & Endowments
Government of Telangana

Off : Room No. 10,11,12, 4th Floor,
Dr. B.R Ambedkar Telangana State Secretariat,
Hyderabad, Telangana - 500022.
Ph : +91 40 2345 0703, 2345 0708
E-mail : peshi-min-efe@telangana.gov.in

తేది: 07.07.2026

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారికి,

విషయం: దేవాదాయ, ధర్మాదాయ శాఖ పరిపాలనా వ్యవహారాల్లో శాఖా మంత్రినైన నాకు సమాచారం ఇవ్వకుండా, నన్ను పూర్తిగా విస్మరించి ఎమ్మెల్యే స్థాయిలో కడియం శ్రీహరిగారు అధికారిక సమీక్ష నిర్వహించడం పై ఫిర్యాదు.

మీకు వినయపూర్వకంగా తెలియజేయునది ఏమనగా,

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రిగా నాకు మీరు అప్పగించిన బాధ్యతలను అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తున్నాను. రాజ్యాంగబద్ధంగా నాకు అప్పగించిన బాధ్యతల పరిధిలో శాఖ పరిపాలన, విధాన నిర్ణయాలు, సమీక్షలు, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, అధికార యంత్రాంగానికి మార్గనిర్దేశం చేయడం వంటి అంశాలు 'RULES OF BUSINESS' ప్రకారం నిర్వహిస్తారనే విషయం ప్రజా జీవితంలో కనీస అనుభవం కలిగిన ప్రతి ప్రజాప్రతినిధికీ విదితమే.

అయినప్పటికీ, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే శ్రీ కడియం శ్రీహరి గారు దేవాదాయ శాఖ మంత్రినైన నాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, నా కార్యాలయానికి తెలియజేయకుండా, హైదరాబాద్ బొగ్గులకుంటలోని దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయంలో నిన్న (06.07.2026) దేవాదాయ శాఖ డైరక్టర్ తో పాటు ఆ శాఖ అధికారులను సమావేశపరచి పలు దేవాలయాల అభివృద్ధి పై అధికారిక సమీక్ష నిర్వహించడం అత్యంత విచారకరమైన, ఆందోళనకరమైన విషయం. ఎమ్మెల్యే గారికి దేవాలయాలు లేదా దేవాదాయశాఖ పరిధిలోకి వచ్చే ఇతర అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే దేవాదాయశాఖ మంత్రిగా నన్ను కానీ, అధికారులను కానీ అధికారికంగా సంప్రదించి తమ ప్రతిపాదనలు లేదా వినతిపత్రాన్ని సమర్పించాల్సింది.

దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తన శాఖకు సంబంధించిన అధికారిక వ్యవహారాల్లో తనను పూర్తిగా పక్కనపెట్టి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.జూలై 6న హైదరాబాద్ లోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో శాఖ డైరెక్టర్‌తో పాటు ఇతర అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమావేశం నిర్వహించి దేవాలయాల అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ రూపకల్పన, ప్రత్యేక అధికారుల బృందం ఏర్పాటు, దేవాలయ భూముల పరిరక్షణ, జిల్లా కలెక్టర్ల ద్వారా సర్వే నిర్వహణ, నెల రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పణ వంటి అంశాలపై అధికారులకు ఆదేశాలు జారీ చేయడం రాజ్యాంగబద్ధ పరిపాలనా విధానాలకు విరుద్ధమని మంత్రి పేర్కొన్నారు.శాఖ మంత్రికి సమాచారం ఇవ్వకుండా, అధికారికంగా సంప్రదించకుండా ఇటువంటి సమీక్ష నిర్వహించడం ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో అనుచిత సంప్రదాయానికి నాంది పలికే చర్యగా అభివర్ణించారు. శాఖకు సంబంధించిన విధాన నిర్ణయాలు, సమీక్షలు, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ వంటి అంశాలు 'రూల్స్ ఆఫ్ బిజినెస్' ప్రకారం సంబంధిత శాఖ మంత్రి పరిధిలోనే ఉంటాయని లేఖలో స్పష్టం చేశారు. గతంలోనూ తన రాజకీయ, వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు జరిగినట్లు పేర్కొన్న మంత్రి, ప్రస్తుతం మరోసారి తన అధికార పరిధిని బలహీనపరిచే విధంగా వ్యవహరించారని ఆరోపించారు. ఈ చర్యలు అధికార యంత్రాంగంలో అయోమయ పరిస్థితులకు దారితీసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై పార్టీ, ప్రభుత్వ స్థాయిలో సమగ్ర విచారణ జరిపించి, శాఖ మంత్రికి సమాచారం ఇవ్వకుండా అధికారిక సమీక్ష నిర్వహించిన అంశంపై వివరణ కోరాలని, అలాగే ఎమ్మెల్యే కడియం శ్రీహరికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ముఖ్యమంత్రిని మంత్రి కొండా సురేఖ కోరారు. పార్టీ క్రమశిక్షణా సంఘం ద్వారా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కూడా విజ్ఞప్తి చేశారు.

# పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి














**ఏడుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు**
**74 కిలోల కాపర్ కాయిల్స్**
**చోరికి వినియోగించిన వాహనాలు సీజ్**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

ఆర్మూర్ సబ్ డివిజన్ పరిధిలో పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల నుంచి రాగి కాయిల్స్ లను దొంగతనం చేస్తున్న ఆరుగురిని, దొంగిలించిన రాగి కాయిల్స్ లను కొనుగోలు చేసిన ఒక్కరిని అరెస్టు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.. మంగళవారం వేల్పూర్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ కమిషనర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణంలో పోచమ్మ గల్లి కి చెందిన కర్రె వినోద్ కుమార్, అంద్రాసి నవీన్, గుంజల్ల ఈశ్వర్, బాజా హరిప్రసాద్, కర్రె విజయకుమార్, మూల దుర్గ ప్రసాద్ రెడ్డి లు జల్సాలకు అలవాటు పడి చోరిలకు పాల్ పడుతున్నారన్నారు. వినోద్, విజయ్ ఇద్దరు అన్నదమ్ములు కలిసి పాత ఇనుప సామాను నవీన్, గుంజల్ల ఈశ్వర్, బాజా హరిప్రసాద్, కర్రె విజయకుమార్, మూల దుర్గ ప్రసాద్ రెడ్డి వేల్పూర్ మండలం లో పడిగెల గ్రామ శివారులో గల రైల్వే బ్రిడ్జి వద్ద పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారని, దొంగతనం చేసిన సొత్తును సైతం నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. దొంగ సొత్తు కొనుగోలు చేసిన నిందితులు అబ్దుల్ వాసిం సైతం ఆర్మూర్లో పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితుల నుంచి 74 కిలోల రాగి తీగలు, బజాజ్ మాక్సిమా ట్రాలీ ఆటో, హోండా షైన్ మోటార్ సైకిల్, యమహా స్కూటీ, బజాజ్ డిస్కవర్ మోటార్ సైకిల్, ఐదు మొబైల్ ఫోన్లు, దొంగతనం చేసేందుకు ఉపయోగించిన పనిముట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అబ్దుల్ వసీం అలియాస్ తిల్లి బాబా పై గతంలో ఆర్మూర్, మెండోర, నిజామాబాద్ నాల్గవ టౌన్ పి.ఎస్ లో చోరీ సొత్తు కొన్న కేసులు కలవు. నిందితులు వేల్పూర్ పి.ఎస్ లో 4 కేసులు, బాల్కొండ లో 5 కేసులు, మెండోర లో 3 కేసులు, భీంగల్ లో ఒక కేస్, ఆర్మూర్ లో 5 కేసులు, యెర్గట్ల పి. ఎస్ లో ఒక కేస్, మొత్తం 19 కేసులో నిందితులుగా ఉన్నారన్నారు. ఈ కేసు చేదించిన ముఖ్యపాత్ర పోషించిన ఆర్మూర్ రూరల్ సీఐ. జాన్ రెడ్డి, వేల్పూర్ మండల ఎస్సై,సంజీవ్, బాల్కొండ ఎస్సై.శైలేందర్, మెండోరా పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ భరత్ గౌడ్, వేల్పూర్ మండలం పోలీస్ కానిస్టేబుల్ నరేందర్, హెడ్ కానిస్టేబుల్ హరీష్, ముప్కాల్ మండల పోలీస్ కానిస్టేబుల్ సాయి కిరణ్, వేల్పూర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ పీ. శ్రావణ్, వేల్పూర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సుదర్శన్ లను జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినందించారు.

# ఈ నెల 9న బనగానపల్లెకు ముఖ్యమంత్రి చంద్రబాబు





**మీ భూమి- మీహక్కు కార్యక్రమానికి హాజరుకానున్న సీఎం**

**మన దునియా,అమరావతి,జూలై 07**

మీ భూమి- మీహక్కు కార్యక్రమంలో భాగంగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 9 తేదీన నంద్యాల జిల్లాలో పర్యటించనున్నారు. రీ సర్వే ప్రక్రియ పూర్తైన గ్రామాల్లోని రైతులు, భూ యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేసేందుకు గానూ ముఖ్యమంత్రి బనగానపల్లె నియోజకవర్గంలో పర్యటించనున్నారు. జూలై 9 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేసే పట్టాదారు పాస్ పుస్తకాలతో కలిపి ఇప్పటి వరకూ ప్రభుత్వం 29 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసినట్టు అవుతుంది. ఇప్పటివరకు 6,887 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ పూర్తి చేసి 29.04 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం ముద్రించి పంపిణీ చేసింది. ఈ నెల రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 428 గ్రామాల్లో 2.48 లక్షల పట్టాదార్ పాస్ పుస్తకాల పరిశీలనను రెవెన్యూ శాఖ పూర్తి చేసింది. నంద్యాల జిల్లాలో 8,412 ఖాతా పుస్తకాలు, బనగానపల్లె నియోజకవర్గంలోని 1,125 పాస్ పుస్తకాలను రెవెన్యూ శాఖ సిద్ధం చేసింది. వచ్చే ఏడాది మార్చి నాటికి మిగిలిన 9,929 గ్రామాల్లోనూ సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇంకా 64.53 లక్షల రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయాల్సి ఉంది. మీ భూమి మీ హక్కు సమావేశం అనంతరం బనగానపల్లె పార్టీ కార్యకర్తలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు.

**సీఎం బనగానపల్లె షెడ్యూలు వివరాలివి..**

ఈ నెల 9 తేదీన ఉదయం 10 గంటలకు అమరావతి నుంచి బనగానపల్లెకు ముఖ్యమంత్రి బయల్దేరి వెళ్లనున్నారు. 11.20కి బనగానపల్లె చేరుకుని స్థానిక తహసిల్దారు కార్యాలయానికి వెళ్లనున్న ముఖ్యమంత్రి అక్కడ ప్రజలకు అందుతున్న సేవలను నేరుగా పరిశీలించనున్నారు. అలాగే పలువురు రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు మీ భూమి- మీ హక్కు పేరిట పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.35 గంటలకు బనగానపల్లె నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. సాయంత్రం 4 గంటల తర్వాత ఆయన అమరావతికి బయల్దేరనున్నారు.

# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం




# రోడ్డు ప్రమాదాల నివారణకు నిబంధనలను కఠినతరం చేయాలి..!

**జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**మన దునియా,కడప:జూలై 07**

రోడ్డు భద్రత చర్యల నిబంధనలు, ఆంక్షలను కఠినతరం చేస్తూ.. జిల్లాలో రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హాజరయ్యారు. సమావేశంలో.. రవాణా, పోలీసు, జాతీయ రహదారుల సంస్థ, ఆర్అండ్‌బీ, మున్సిపల్, వైద్య తదితర శాఖల అధికారులతో కలిసి రహదారి భద్రత, ప్రమాదాల నివారణ చర్యలు, జీరో ఫ్యాటాలిటీ జిల్లా కార్యక్రమం, జాతీయ రహదారులపై ఆక్రమణల తొలగింపు, పాఠశాలల పరిసరాల్లో భద్రతా చర్యలపై ఆయా శాఖల అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 2026 జనవరి నుంచి జూన్ వరకు జరిగిన రహదారి ప్రమాదాల గణాంకాలను సమావేశంలో పరిశీలించారు. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే మొత్తం ప్రమాదాల సంఖ్య స్వల్పంగా పెరిగినా, మరణాల సంఖ్య తగ్గినట్లు అధికారులు వివరించారు. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్య అత్యధిక ప్రమాదాలు నమోదవుతున్నాయని గుర్తించి, ఆ సమయంలో ప్రత్యేక గస్తీ, ట్రాఫిక్ నియంత్రణ, నిబంధనల అమలును మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు.హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, హిట్ అండ్ రన్ ఘటనలు, పాదచారుల భద్రత లోపించడం వంటి కారణాలతో అధిక మరణాలు సంభవిస్తున్నాయని అధికారులు వివరించగా, ఈ అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు కఠిన అమలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే 92 కీలక ప్రాంతాలను గుర్తించినట్లు సమావేశంలో వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నళ్లు, జీబ్రా క్రాసింగ్‌లు, సోలార్ బ్లింకర్లు, రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్ తదితర రహదారి భద్రతా సదుపాయాలను అత్యవసరంగా ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.జాతీయ రహదారులపై ఆక్రమణలను పూర్తిగా తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్మాణాలు, వీధి వ్యాపారుల తరలింపు వంటి చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎంపికైన ఆరు జీరో ఫ్యాటాలిటీ జిల్లాల్లో వైఎస్సార్ కడప జిల్లా ఒకటిగా ఉన్నందున, ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంతో అమలు చేయాలని




అధికారులకు సూచించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో తక్కువ వ్యయంతో ఎక్కువ ఫలితాలు ఇచ్చే భద్రతా చర్యలను వెంటనే అమలు చేయాలని, దీర్ఘకాలిక మౌలిక సదుపాయాల పనులకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.పాఠశాలల పరిసరాల్లో విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, రోడ్డు భద్రతపై పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, మైనర్లు వాహనాలు నడపకుండా పర్యవేక్షించడం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల భాగస్వామ్యంతో రహదారి భద్రతా సంస్కృతిని పెంపొందించాలని సూచించారు.రహదారి ప్రమాద బాధితులకు అత్యవసర వైద్య సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని, గుడ్ సమారిటన్ పథకం, పీఎం రాహత్ నగదురహిత చికిత్స పథకం అమలును మరింత సమర్థవంతంగా కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే హిట్ అండ్ రన్ కేసుల పరిష్కారం, పరిహారం చెల్లింపులు, పెండింగ్ కేసుల పురోగతిని వేగవంతం చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.అదేవిధంగా, పదేపదే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారి డ్రైవింగ్ లైసెన్సులను సస్పెండ్ చేసే ప్రక్రియను కొనసాగించాలని, పోలీసు-రవాణా శాఖలు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించి నిర్దేశించిన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ వీర్రాజు, కే ఎంసి అధనపు కమిషనర్ రాకేష్ చంద్రం, జెడ్పి సీఈవో, డిపివో సుబ్రహ్మణ్యం, ఆర్ అండ్ బి శాఖ ఎస్.ఈ. చంద్రశేఖర్, కమిటీ సభ్యులైన విద్యుత్ శాఖల ఎస్.ఈ.లు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు, రోడ్ సేఫ్టీ డి.ఎస్.పి, ఐరాడ్ జిల్లా కోఆర్డినేటర్, రోడ్డు భద్రత ఎన్.జి.ఓ.ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# భర్తను చంపి మురికి కాలువలో మింగి ..

**ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన నవవధువు..**

**కాల్వలో పడేసి ప్రమాదంగా చిత్రీకరణ!**

**మన దునియా,గురుగ్రామ్ హర్యానా:జులై 07**

గురుగ్రామ్ (హర్యానా),పెళ్లయి ఇంకా కొన్ని రోజులు కాకముందే, తన వివాహేతర బంధానికి అడ్డుగా ఉన్నాడని ఓ నవవధువు తన ప్రియుడితో కలిసి భర్తను దారుణంగా హత్య చేయించిన ఉదంతం హర్యానాలో కలకలం సృష్టించింది.తొలుత ఇదొక ప్రమాదవశాత్తు జరిగిన మరణంగా భావించినప్పటికీ, చివరికి అసలు నిజాలు బయటపడ్డాయి.

అసలేం జరిగిందంటే..?

జర్తాల్ గ్రామానికి చెందిన 21 ఏళ్ల మోను అనే యువకుడు స్థానికంగా చిన్న చిన్న పనులు చేస్తూ, ఇటీవల జలియావాస్లో ఒక షాపును కూడా ప్రారంభించాడు. అతనికి కొద్దిరోజుల క్రితమే కసోలి గ్రామానికి చెందిన తన్ను అనే యువతితో వివాహం జరిగింది. అయితే, ఈ పెళ్లి తన్నుకు ఇష్టం లేదు. వివాహానికి ముందే ఆమెకు సోను అనే యువకుడితో పాత ప్రేమ వ్యవహారం ఉంది. పెళ్లయిన తర్వాత కూడా మె తన ప్రియుడితో నిరంతరం టచ్లోనే ఉంది. తమ ప్రేమకు అడ్డుగా ఉన్న భర్త మోనును ఎలాగైనా వదిలించుకోవాలని ఇద్దరూ కలిసి ఒక కిరాతక ప్లాన్ వేశారు.

పథకం ప్రకారం పిలిపించి..

జూన్ 8వ తేదీ రాత్రి, భార్య తన్ను పథకం ప్రకారం మోనును కసోలి గ్రామానికి రప్పించింది. అదే సమయంలో ప్రియుడు సోను పంపిన హరిఓమ్, అమన్ అనే ఇద్దరు వ్యక్తులు అక్కడ సిద్ధంగా ఉన్నారు. మోను అక్కడికి చేరుకోగానే, వారు అతడిని గట్టిగా పట్టుకుని, ముక్కు, నోరు మూసేసి ఊపిరాడకుండా చేశారు. మోను స్పృహ తప్పిపోవడంతో, అతడ్ని తీసుకెళ్లి అసల్వాస్ కాల్వలో పడేశారు. ఆ తర్వాత ఏమీ తెలియనట్లు మోను నడుపుతున్న ఎలక్ట్రిక్ స్కూటర్ను కాల్వ ఒడ్డున వదిలేసి పరారయ్యారు.

అంత్యక్రియల్లో నవవధువు కన్నీటి డ్రామా!

జూన్ 10న కాల్వలో మోను మృతదేహం లభ్యమైంది. ఎలాంటి గాయాలు లేకపోవడంతో పోలీసులు దీనిని ప్రమాదంగా భావించి కేసు నమోదు చేసి శవాన్ని అప్పగించారు. భర్త చనిపోయాడని తెలియగానే తన్ను తన తల్లిదండ్రులు, సోదరుడితో కలిసి అత్తగారింటికి వచ్చింది. శవంపై పడి ఏడ్చింది, అంత్యక్రియల్లో పాల్గొంది, పుణ్యస్త్రీగా చేయాల్సిన అన్ని ఆచారాలను ఏడుస్తూ పూర్తి చేసింది. దీంతో ఆమె భర్త పోయిన బాధలో ఉందేమోనని అందరూ నమ్మారు.

ట్విస్ట్ ఇచ్చిన 'డిలీట్ చేసిన చాట్స్'

జూన్ 11న పోలీసులు మోను మొబైల్ ఫోన్ను కుటుంబ సభ్యులకు అప్పగించారు. అయితే ఫోన్ తెరిచి చూడగా అందులోని కాల్ హిస్టరీ, చాట్స్ అన్నీ డిలీట్ చేసి ఉండటంతో కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చింది. దీంతో వాళ్లు నిపుణులను కలిసి ఫోన్ డేటాను రికవరీ చేయించారు. ఆ డేటా బయటకు రాగానే సీన్ మొత్తం మారిపోయింది. 49 సార్లు కాల్స్: జూన్ 8న మోను అదృశ్యం కావడానికి ముందు తన్నుకు సోను 49 సార్లు కాల్ చేశాడు.చాటింగ్స్ లీక్: రికవరీ అయిన చాట్స్లో తన్ను తనేమోనును రమ్మని పిలిచినట్లు, అలాగే ప్రియుడు సోనుతో కలిసి భర్తను వదిలించుకోవడానికి ప్లాన్ చేసినట్లు స్పష్టమైన ఆధారాలు దొరికాయి.పోలీసుల నిర్లక్ష్యం.. ఎస్పీ రంగంలోకి దిగితేనే అరెస్ట్!మోను దశదిన కర్మలు ముగిసేవరకు కుటుంబ సభ్యులు ఓపిక పట్టారు. ఆ తర్వాత ఈ బలమైన ఆధారాలను పోలీసులకు చూపించారు. అయితే స్థానిక కసోలా పోలీసులు మొదట ఈ ఆధారాలను సీరియస్గా తీసుకోలేదు. దీంతో జూన్ 21, జూన్ 30 తేదీల్లో కుటుంబ సభ్యులు డీఎస్పీని కలిశారు. అక్కడ కూడా న్యాయం జరగకపోవడంతో జూలై 2న నేరుగా జిల్లా ఎస్పీని ఆశ్రయించారు. ఎస్పీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు భార్య తన్నును, హరిఓమ్ను అరెస్ట్ చేశారు.విచారణలో తన్ను తన ప్రియుడు సోనుతో కలిసి భర్తను చంపినట్లు అంగీకరించింది. ప్రస్తుతం ప్రియుడు సోను, అతని అనుచరుడు అమన్ పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని డీఎస్పీ సురేందర్ షియోరన్ తెలిపారు.



# మునిపల్లి ఎంజేపీ నీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**హాస్టల్ పరిసరాల పరిస్థితి పై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్**

**వసతి గృహాల పరిసరాల పరిశుభ్రతపై కలెక్టర్ అసంతృప్తి**





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా,**

జక్రాన్ పల్లి,వసతి గృహాలు, పాఠశాల, రెసిడెన్షియల్ స్కూల్స్, కళాశాలల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. జక్రాన్పల్లి మండలం మునిపల్లి లో గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ జూనియర్/డిగ్రీ కళాశాల ను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, తరగతి గదులు తదితర వాటిని పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా  అని పరిశీలన జరిపారు. అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, సదుపాయాల గురించి ఆరా తీశారు.వంట గది, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ అపరిశుభ్రంగా ఉంది, ఈగలతో నిండి ఉండడాన్ని గమనించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశుభ్రత గురించి పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న దున, ఏజెన్సీని మార్చాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాధులు ముప్పిరిగొనే ప్రమాదం ఉన్నందున పరిశుభ్రత విషయంలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణలో రాజీ పడవద్దని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపిస్తూ, శుచి, శుభ్రత తో కూడిన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. అనంతరం ఇంటర్ ద్వితీయ సంవత్సరం బై.పీ.సీ తరగతి గదిని సందర్శించి, విద్యార్థినులతో భేటీ అయ్యారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ తదితర సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి, విద్యార్థినుల నుండి సమాధానాలు రాబట్టారు. ప్రతిభ చూపిన బాలికలకు బహుమతులు అందించి ప్రోత్సహించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ కిరణ్మయి, కళాశాల ప్రిన్సిపాల్ అనూష తదితరులు ఉన్నారు.

# కమలాపూర్  ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో వింత పోకడలు

**సిబ్బందిపై అరుపులు.. రోగులపైనా అదే తీరు అన్న ఆరోపణలు**

**అంతా నా ఇష్టమే జరగాలి" అన్నట్లుగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శలు**

**ఆర్ఎంవో విధులు తెలిసిన అధికారిని నియమించాలని ప్రజల డిమాండ్**

**మన దునియా -- కమలాపూర్**



కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ఎంవోగా విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారి వ్యవహారశైలిపై ఆసుపత్రి వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. సిబ్బందిపై చిన్న చిన్న విషయాలకే గట్టిగా అరవడంతో పాటు, ఆసుపత్రికి వచ్చే రోగులపైనా అదే విధంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధ్యతాయుతమైన హోదాలో ఉండి ఆసుపత్రి అభివృద్ధి, వైద్య సేవల మెరుగుదలపై దృష్టి పెట్టాల్సిన అధికారి, సిబ్బందిపై ఒత్తిడి తీసుకువస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.అంతా తన అనుమతితోనే జరగాలని, లేకపోతే అధికారిక చర్యలు తీసుకుంటానని హెచ్చరిస్తున్నట్లు కొందరు సిబ్బంది ఆరోపిస్తున్నారని సమాచారం. దీంతో ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆసుపత్రి వర్గాల్లో చర్చ సాగుతోంది. గతంలో ఇలాంటి పరిస్థితి లేదని, ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని పలువురు పేర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఆసుపత్రిలో సిబ్బంది, రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వైద్య సేవలపై దృష్టి సారించే అధికారిని ఆర్ఎంవోగా నియమించాలని స్థానికులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత ఆర్ఎంవో స్పందన తెలియాల్సి ఉంది.ఈ రూపం వార్తాపత్రికల్లో వచ్చే బ్యానర్ ఐటెమ్ శైలికి దగ్గరగా ఉంటుంది.

## కరెంటు వైర్ తగిలి 7 గేదెల మృతి

**మన దునియా ,వాజేడు ,జులై 7**




ములుగు జిల్లా వాజేడు మండలం పాత చింతూరు గ్రామంలో రాత్రి  త్రీ ఫేస్ కరెంటు వైర్ తెగి గేదెలు మరణించాయి ఏడు గేదెలు మొత్తము చెరుకూరు గ్రామానికి చెందిన గొంది రాములు ఒకటి పీర్ల  బంగారి, ఎట్టి కళ్యాణ్ బాబు, అల్లి లక్ష్మయ్య,గా వీటి విలువ సుమారు 12 లక్షల రూపాయలుగా అంచనా వేసినారు మొత్తము కూడా పాడి గేదెలు కావడంతో బాధితులు లబోదిబోమంటున్నారు వారికి కరెంటు ఆఫీస్ వారి నుండి ఆర్థిక సహాయం అందజేయాలని బాధితులు కోరుకుంటున్నారు దినికి ప్రభుత్వం సురవ తీసుకొని వారికి న్యాయం చేయాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఏడు గేదెలు మరణించడం చాలా బాధాకరంగా ఉందని బాధితులు లబోదివ్వమంటున్నారు వారికి ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ధర్మసాగర్ మండల్ రాపాకపల్లి గ్రామ శివారులో 13 ఎకరాల భూమి అక్రమంగా పట్టా చేసుకున్న భూ అక్రమ దారులు.




**మన దునియా.హనుమకొండ జిల్లా :**

ధర్మసాగర్ మండల్ రాపాకపల్లి గ్రామంలోని గ్రామ శివారులో సర్వేనెంబర్ 838, 839, 840, 841,842 లో ఉన్న 13 ఎకరాల భూమిని రాజ్ సింగ్ పట్టాదారులు వంశస్థులు ఠాగూర్ అనురాధ సింగ్ , ఠాగూర్ ఉమా సింగ్, ఠాగూర్ మహేంద్ర సింగ్ మాకు తెలియకుండా ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా గతంలో ఉన్న ఎమ్మార్వో ద్వారా పట్టా పాస్ బుక్కులు వారిపై చేసుకున్నారని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు.ఈ సందర్భంగా మీడియాతో బాధిత రైతులు మాట్లాడుతూ మా తాతల కాలం నుంచి ఇక్కడనే ఉంటున్నామని తాత ముత్తాతల సమాధులు మా పొలంలోనే గోరీలు పెట్టామని అన్నారు. మాకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా 13 ఎకరాల భూమిని గతంలో ఉన్న ఎమ్మార్వో తో కలిసి పూర్తిగా పట్టా చేసుకున్నారు. పట్టా పాస్బుక్ మా పేరు పైనే ఉన్నాయని ఈ మధ్యనే పట్టా పాస్ బుక్కులు గతంలో ఉన్న ఎమ్మార్వో తో చేతులు కలిపి మార్పిడి చేశారని వారు ఆరోపించారు. ఏ అధికారులు వచ్చి సర్వే ఇప్పటి వరకు చెయ్యలేదు.మొత్తం మేము 21 మంది రైతులం ఉన్నాం మాకు సరైన న్యాయం కావాలంటూ లేనియెడల ఇదే పొలంలో పురుగుల మందు తాగి హత్యాయత ప్రయత్నం చేసుకుంటామని వారు ఆరోపించారు. సంబంధిత ఎమ్మార్వో, ఆర్డీవో అధికారులు స్పందించి సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మీటర్ లేకుండానే రూ.28,250 విద్యుత్ బిల్లు..? రాపాకపల్లి బాలవికాస వాటర్ ప్లాంట్‌పై గ్రామస్తుల ఆగ్రహం

**మన దునియా, హనుమకొండ జిల్లా:**




హనుమకొండ జిల్లా రాపాకపల్లి గ్రామంలోని బాలవికాస వాటర్ ప్లాంట్ నిర్వహణపై వివాదం నెలకొంది. ప్లాంట్ నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గ్రామస్తులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తుల కథనం ప్రకారం, వాటర్‌మ్యాన్ కమిటీపై పలుమార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించడం లేదని, సంబంధిత వ్యక్తులకు మద్దతుగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా, ప్లాంట్‌కు విద్యుత్ మీటర్ లేకపోయినా గత రెండేళ్ల కాలానికి రూ.28,250 విద్యుత్ బిల్లు చెల్లించానని వాటర్‌మ్యాన్ చెబుతున్న విషయం గ్రామంలో కొత్త చర్చకు దారితీసింది. మీటర్ లేకుండా విద్యుత్ బిల్లు ఎలా వచ్చింది? ఏ ప్రాతిపదికన బిల్లు విధించారు? ఏ ఆధారాలతో చెల్లింపులు జరిగాయి? అనే ప్రశ్నలను గ్రామస్తులు లేవనెత్తుతున్నారు. ఈ వ్యవహారంపై విద్యుత్ శాఖ, సంబంధిత ప్రభుత్వ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.గ్రామస్తులు మాట్లాడుతూ, "పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదు. విద్యుత్ మీటర్ లేకుండా బిల్లు చెల్లించానని చెప్పడం అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి" అని కోరారు. అయితే, ఈ ఆరోపణలపై వాటర్‌మ్యాన్ లేదా సంబంధిత అధికారుల స్పందన ఇంకా వెలువడాల్సి ఉంది. విచారణ అనంతరం వాస్తవాలు ఏంటన్నది తేలాల్సి ఉంది.

# పేదలకు ఇందిరమ్మ ఇల్లు లేవా డబ్బులు ట్రాక్టర్లు ఉన్న వాళ్ళకే ఇందిరమ్మ ఇండ్ల ?











**మన దునియా,వాజేడు ,జులై 7**

ములుగు జిల్లా వాజేడు మండలం చంద్రుపట్ల గ్రామ పంచాయతీలో చంద్రుపట్ల గ్రామ పేద ప్రజల కొంతమంది పేద కుటుంబాల ఆవేదన మాది నిరుపేద కుటుంబం మాకు పని చేస్తే కానీ పూట గడవని పరిస్థితులు మాకు ఫస్ట్ దఫాలో ఇందిరమ్మ ఇల్లు వస్తదని ఎదురు చూశాము కానీ వాజేడు మండల రాజకీయ పరిణామాల వల్ల డబ్బులు భూములు ట్రాక్టర్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చినవి మా పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు కొంతమందికి వచ్చినవి ఇంకా కొంతమంది నిరుపేద కుటుంబములైన మేము రెండొ సారీ లిస్టులో అర్హ్వలుగా ఉంటామా! మాకు ఇందిరమ్మ ఇల్లు వస్తదా? అనే ఆవేదన మొదలైంది మా గ్రామ పంచాయతీ సర్పంచ్నని మేము మాకు ఇందిరమ్మ ఇల్లు లిస్టు లో పేరు రాశారని అడిగితే రాశామని చెప్పుతున్నారు కానీ ఎవరెవరు పేర్లు రాచారని అడగగా చెప్పడం లేదు ఈ కారణంగా మాకు ఈదప్ప కూడా ఇందిరమ్మ ఇల్లు రావేమో అని బాధాకరంగా ఉన్నది ఎంపీడీవోకు కలెక్టర్ కు విషయం తెలియజేసి నాముకు కొంతమంది రాజకీయ పరిణామాల వల్ల మా పేదవారికి ఇల్లు వస్తదా రాదా అనే భయం పట్టుకుంది మేము ములుగు కలెక్టర్ ఆఫీసుకు గ్రీవెన్స్ లోకి వెళ్లి దరఖాస్తు ఇచ్చినాము వారు నేను సెలెక్ట్ లిస్టులో రాసి పంపాను మీరు ఎంపీడీవో గారి దగ్గరికి వెళ్లి విషయం తెలియజేయండి అని చెప్పి పంపించినారు మేము ఎంపీడీవో గారిని కలిసాము మాకు పూరిల్లా లిస్టులో ఎటువంటి పేరు రాలేదు కానీ కొంతమంది పేర్లు రావడం జరిగింది ఆ పేర్లలో మా పేరు లేకపోవడం మాకు



అనుమానాలకు గురవుతున్నాము రేవంత్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పేద కుటుంబాలకు పూరీ ఇల్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు వర్తింపజేయాలని చాలా చోట్ల చాలా సభలు చెబుతున్నారు మాకు ఇందిరమ్మ ఇల్లు శాంక్షన్ చేయాలని ఎంపీడీవో కు కలెక్టర్ కు విన్నవించు కుంటున్నాము ఇప్పటికైనా మా గొడు వినిపించుకొని మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేటట్టుగా చేయాలని కోరుతున్నాం

# పేపర్లోనే మొలకెత్తిన మొక్కలు... ఫీల్డ్ అసిస్టెంట్ 'చేతివాటం'పై ఆరోపణలు!

**మన దునియా,మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ,పోగుళ్లపల్లి:జులై 07**

ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం, పాఠశాలల సుందరీకరణ కోసం లక్షలాది రూపాయల నిధులు కేటాయిస్తుంటే.. కొందరు క్షేత్రస్థాయి అధికారులు మాత్రం ఆ నిధులను తమ సొంత అకౌంట్లలోకి మళ్లించుకుంటూ ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పోగుళ్లపల్లి గ్రామంలోని ఉపాధి హామీ నిధుల దుర్వినియోగం ఉదంతం ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇక్కడి ఈఎంఆర్ఎస్ (ఏకలవ్య) పాఠశాల వేదికగా జరిగినట్లు చెబుతున్న "ప్లాంటేషన్ స్కామ్" ఫీల్డ్ అసిస్టెంట్ చేతివాటాన్ని బహిర్గతం చేస్తోంది.గత సంవత్సరం అక్టోబర్ (2025–26) మాసంలో పోగుళ్లపల్లి లోని ఈఎంఆర్ఎస్ పాఠశాల ఆవరణలో 'ఇన్‌స్టిట్యూషన్ బ్లాక్ ప్లానిటేషన్' పేరిట మొక్కలు నాటినట్లు ఎన్ఆర్ఈజీఎస్ రికార్డులు ఘోషిస్తున్నాయి. ఇందుకోసం రూ. 20,155/– వేతన చెల్లింపులు కూడా జరిగినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. కానీ, కట్ చేస్తే.. క్షేత్రస్థాయిలో సదరు పాఠశాల ఆవరణలోకి వెళ్తే ఒక్కటంటే ఒక్క మొక్క కూడా కంటికి కనిపించకపోవడం గమనార్హం! రికార్డుల్లో మొక్కలు మొలకెత్తి.. నిధులు డ్రా అయిపోయినా, భూమిపై మాత్రం ఆ మొక్కల జాడ లేకపోవడం వెనుక ఫీల్డ్ అసిస్టెంట్ హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించడంలో సదరు అధికారి ఆరితేరిపోయారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**నిధుల మాయాజాలం: రికార్డులు వర్సెస్ వాస్తవం**

రికార్డుల్లో ఉన్న పని: ఈఎంఆర్ఎస్ పాఠశాల ఇన్‌స్టిట్యూషన్ బ్లాక్ ప్లానిటేషన్ (అక్టోబర్ 2025–26)

**డ్రా చేసిన నిధులు: రూ. 20,155/-**


క్షేత్రస్థాయిలో వాస్తవం: ఒక్క మొక్క కూడా నాటలేదు! నిధులు పూర్తిగా గోల్‌మాల్?

**హరితహారం పేరిట ఎంత 'నొక్కేసారో'..?**

ఇది కేవలం ఒక చిన్న మచ్చుతునక మాత్రమేనని, అసలు కథ 'హరితహారం' నిధుల్లో దాగి ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదే సంవత్సరంలో ఇదే పాఠశాల పరిధిలో హరితహారం పేరిట రికార్డుల్లో ఏకంగా రూ. 65,464.75/– చెల్లించినట్లు రికార్డు చూపిస్తున్నాయి. హరితహారం పేరిట చేయని పనులకు కూడా ఇంకెంతగా నొక్కేసి ఉంటారో అనే ప్రశ్నలు స్థానికులను వేధిస్తున్నాయి. పేపర్లపై పచ్చటి రికార్డులు సృష్టించి, లోపల మాత్రం నిధుల వేట సాగించారనేది నగ్నసత్యంగా కనిపిస్తోంది.

**ఉన్నతాధికారులు స్పందించేనా?..**

లక్షలాది రూపాయల ప్రజా ధనం ఇలా కాగితాలకే పరిమితమవుతుంటే, ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పోగుళ్లపల్లి ఈఎంఆర్ఎస్ పాఠశాలలో జరిగిన ప్లాంటేషన్, హరితహారం నిధుల చెల్లింపులపై సమగ్ర విచారణ జరపాలని, అవినీతికి పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాలని స్థానికులు మరియు ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరి ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు ఎలాంటి యాక్షన్ తీసుకుంటారో వేచి చూడాలి.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com